2024(1)THCR

**తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానము హైదరాబాద్.**

**సి.వి.భాస్కర్ రెడ్డి న్యాయమూర్తి**

**రిట్ పిటిషన్ నెం.7683/2022**

**తీర్పు తేదీ: 22.01.2024**

**ఖాటిగర్ శంకర్ రావు**

**వర్సెస్**

**తెలంగాణ రాష్ట్రం మరియు ఇతరులు**

**ఉత్తర్వు:**

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 కింద పిటిషనర్లు ఈ క్రింది ఉపశమనాలను కోరుతూ ఈ రిట్ పిటిషన్ దాఖలు చేశారు:

"మాండమస్ రిట్ లేదా మరేదైనా సముచితమైన రిట్, ఆర్డర్ లేదా ఆదేశాలను జారీ చేయడం

*i) తెలంగాణలోని మెదక్ జిల్లా సంగారెడ్డి మండలం కంది గ్రామంలో ఉన్న సర్వే నంబరు 773లోని 1 ఎకరాల 38 గుంటల భూమి నుంచి బలవంతంగా పిటిషనర్లను తొలగించడంలో ప్రతివాది నెం. లు 2 నుంచి 4 ల, ముఖ్యంగా ప్రతివాది నెం.4 చర్యను చట్టవిరుద్ధమని, సివిల్ వివాదం పెండింగ్ లో ఉన్న ఆస్తిలో నికి అధికారేతర ప్రతివాదులకు సహకరించడం. చట్టవిరుద్దామని, విచక్షణ లేనిదిగా మరియు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 21, 300A లను ఉల్లంఘించేదిగా ప్రకటించడం , మరియు*

*ii) తత్ఫలితంగా తెలంగాణలోని మెదక్ జిల్లా సంగారెడ్డి మండలం కంది గ్రామంలో ఉన్న సర్వే నంబరు 773లో 1 ఎకరాల 38 గుంటల భూమిపై ఆక్రమణదారులను , అసాంఘిక శక్తులను తొలగించి పిటిషనర్లకు తిరిగి స్వాధీనం చేయాలని ప్రతివాదు లు 1 నుంచి 4 లను ఆదేశించాలి మరియు*

*iii) పిటిషనర్ యొక్క దావా ఆస్తి శాంతియుత స్వాధీనం లో జోక్యం చేసుకోవద్దని మరియు కేసు యొక్క పరిస్థితులలో ఈ గౌరవనీయ న్యాయస్థానం సరైన మరియు*

*సముచితమైనదిగా భావించేటటువంటి ఏవైనా ఉత్తర్వులు లేదా ఆదేశాలను జారీ చేయమని ప్రతివాదులను ఆదేశించాలి.*

*iv) ప్రతివాది నెం.4 యొక్క చట్టవిరుద్ధమైన మరియు అక్రమమైన చర్యపై జిల్లా జడ్జితో స్వతంత్ర విచారణ జరిపించాలని ఆదేశించాలి.*

2. రిట్ పిటిషన్ పరిష్కారానికి అవసరమైన కేసు యొక్క సంక్షిప్త వాస్తవాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి:

పిటిషనర్లు, ప్రతివాది నెం.5 మరియు 6 లు కంపెనీల చట్టంలోని నిబంధనల ప్రకారం హైదరాబాద్ బేగంబజార్ లోని మెసర్స్ సిలంకోట్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు డైరెక్టర్లుగా క్లెయిమ్ చేస్తున్నారు. మెదక్ జిల్లా సంగారెడ్డి మండలం కంది గ్రామంలోని సర్వే నెం.773లో Ac.1-38 gt ల భూమిని 13.08.1999 నాటి రిజిస్టర్డ్ సేల్ డీడ్ కింద డాక్యుమెంట్ నెం.3190/1999 ప్రకారం కొనుగోలు చేశారు. పిటిషనర్ల కేసు ఏమిటంటే, 14.07.2004 నాటి కల్పిత బోర్డు తీర్మానం ప్రకారం, ప్రతివాది నెం.5 మరియు 6 లు మిగతా డైరెక్టర్ల అనుమతి లేకుండా, తేదీ 29.11.2004 న డాక్యుమెంట్ No.13104/2004 ద్వారా దావా భూమిని ప్రతివాది నెం.5 మరియు 6 యొక్క కుటుంబ సభ్యుల పేరిట విక్రయించారు, వారు తమ బంధువులలో కొంతమందికి అనుకూలంగా సంబంధిత ఆస్తిని 09.03.2005 నాటి రిజిస్టర్డ్ సేల్ డీడ్ కింద విక్రయించారు. కంపెనీకి చెందిన భూములను అక్రమంగా విక్రయించడంతో అక్రమాలకు పాల్పడినట్లు తెలుసుకున్న పిటిషనర్లు హైదరాబాద్ లోని రెండో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ గారికి ఫిర్యాదు చేశారు. సదరు ఫిర్యాదును నేరంగా నమోదు చేసి దర్యాప్తు పూర్తయిన తర్వాత సెక్షన్ 408, 420, 423, 424, 468, 471, 201, r/w 34 IPC కింద శిక్షార్హమైన నేరాలకు C.C.No 100/2011 లో చార్జిషీట్ దాఖలు చేయబడింది. తేదీ 26.06.2018 నాటి తీర్పు ద్వారా సదరు C.C. తిరస్కరించబడింది అనేది పిటిషనర్ల వాదన. దీంతో ఈ కోర్టు ఫైలుపై క్రిమినల్ అప్పీల్ నెం.368/2020 దాఖలు చేశామని, అది తీర్పు కోసం పెండింగ్ లో ఉందన్నారు. కంపెనీ ఆస్తులపై ప్రతివాదులు అమలు జరిపిన సేల్ డీడ్లు, విభజన దస్తావేజులు చెల్లుబాటు కావని, పిటిషనర్ ల పై కట్టుబడి ఉండదని ప్రకటించాలని కోరుతూ పిటిషనర్ నెం.5 సంగారెడ్డిలోని సీనియర్ సివిల్ జడ్జి ఫైలుపై ప్రతివాదులు No.5, 6, 10, 11, 12, 13 మరియు తదితరులపై O.S నెం.337/2006 ద్వారా దావాను దాఖలు చేశారు. తేదీ 02.06.2016 నాటి తీర్పు మరియు డిక్రీ ద్వారా ఈ దావాను కొట్టివేసినట్లు పిటిషనర్లు పేర్కొన్నారు. దీంతో సంగారెడ్డిలోని మెదక్ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి ఫైల్ పై AS నెం.81/2018ను దాఖలు చేయగా, అది పెండింగ్ లో

ఉంది. దావాను కొట్టివేసినప్పటికి మరియు ప్రతివాది నెం.10, 13, 14, నగరి ఇందుమతి (ప్రతివాది నెం.12 భార్య)లకు అనుకూలంగా ప్రతివాది నెం.5 , 6లు సేల్ డీడ్లు జారీ చేసినప్పటికీ , సంగారెడ్డి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఫైల్ పై తేదీ 25.01.2021 నాటి OS.No. 584/2020 లోని IA. No. 1708/2020 లోని IA. No. 2091/2020 లో అడ్వకేట్ కమిషనర్ నివేదిక ప్రకారం వారు దావా ఆస్తిని నిరంతరం సాగు చేసుకుంటున్నారని పిటిషనర్ల వాదన. పిటిషనర్లు భూమిని నిరంతరం, తమ ఆధీనంలో ఉంచుకునేందుకు రెండు గదులను నిర్మించుకున్నారు అందులో ఒకటి గుడిసె కాగా, మరొక గదిలో దావా ఆస్తి యొక్క రక్షణ కోసం ప్రత్యేకంగా ఒక వాచ్ మెన్ ను కూడా నియమించుకున్నారని పేర్కొన్నారు. కోవిడ్ మహమ్మారిని సద్వినియోగం చేసుకుంటూ, ప్రతివాదులు నం.5 నుండి 9 లు పిటిషనర్ల యొక్క శాంతియుత స్వాధీనానికి ఆటంకం కలిగించడం ప్రారంభించారు. 29.08.2020న ప్రతివాది నెం.5 నుంచి 9 లు , మరికొందరు అసాంఘిక శక్తులతో కలిసి దావా ఆస్తిని సందర్శించి పిటిషనర్ల వాచ్ మెన్/సూపర్ వైజర్ పై దాడి చేసి నిర్మాణాలను కూల్చివేసేందుకు ప్రయత్నించారు. పిటిషనర్లు చాలా కష్టపడి , ఆ చట్టవిరుద్ధమైన జోక్యాన్ని ప్రతిఘటించారు మరియు ప్రతివాది నెం.5, 6, 9 నుండి 13 మరియు వారి ఇతర కుటుంబ సభ్యులపై వారి సూపర్ వైజర్ ఫిర్యాదు దాఖలు చేశారు మరియు ఈ ఫిర్యాదు ఆధారంగా , ఈ ఫిర్యాదుపై క్రైమ్ నెం.216/2020 లో sec.341, 447, 323, 504, 506 r/w 34 సెక్షన్ల నేరాల కింద కేసు నమోదు చేశారు. సంగారెడ్డిలోని రెండో తరగతి ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఫైల్ పై చార్జిషీట్ దాఖలు చేయగా అది పెండింగ్ లో ఉంది. పిటిషనర్ల ఫిర్యాదుకు కౌంటర్గా ప్రతివాది నెం.10 కూడా పిటిషనర్లపై తప్పుడు ఫిర్యాదు చేశారని, క్రైమ్ నెం. 222 /2020, సె. 447, 506, 149 IPC సెక్షన్ల కింద కేసు నమోదు చేశారని పేర్కొన్నారు. పిటిషనర్లకు వ్యతిరేకంగా సంగారెడ్డి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఫైలుపై O.S నెం.584/2020 ద్వారా ప్రతివాదులు నిషేధ ఉత్తర్వు (ఇంజంక్షన్) కోసం దావా వేశారని , ఈ వ్యాజ్యంలో షెడ్యూల్ ఆస్తి యొక్క భౌతిక లక్షణాలను నమోదు చేయడానికి అడ్వకేట్ కమిషనర్ నియామకానికి I.A.నెం.2091/2020 దాఖలు చేశారని , తేదీ 09.12.2020 నాటి ఉత్తర్వు ద్వారా ప్రాపర్టీ యొక్క భౌతిక లక్షణాలనుగుర్తించాలని , సదరు IA అనుమతించబదిందని పిటిషనర్ల వాదన. దీనిని ప్రశ్నిస్తూ , ఇక్కడ అనధికారిక ప్రతివాదులు ఈ కోర్టు ఫైలుపై సివిల్ రివిజన్ పిటిషన్ నంబర్ 1378/2020 ను దాఖలు చేశారు మరియు ఇది తేదీ 07.01.2021 నాటి ఉత్తర్వు ద్వారా తిరస్కరించబడింది. పిటిషనర్ల ప్రత్యేక కేసు ఏమిటంటే , సూట్ షెడ్యూల్ ప్రాపర్టీని సందర్శించిన అడ్వకేట్ కమిషనర్ తేదీ 25.01.2021 నాటి తమ నివేదిక లో పిటిషనర్లు సూట్ షెడ్యూల్ ఆస్తి పై స్వాధీనంలో ఉంటూ ఒక గది , ప్రహరీ గోడ నిర్మించి , విద్యుత్

కనెక్షన్ కూడా పొందారని పేర్కొన్నారు. అడ్వకేట్ కమిషనర్ దాఖలు చేసిన నివేదికకు జత చేసిన ఆస్తిపన్ను రశీదులు, విద్యుత్ బిల్లులు, గ్రామపంచాయతీ యొక్క అనుమతి, ఇంటర్నెట్ కనెక్షన్ వంటి డాక్యుమెంట్లలో ఆస్తి తమ ఆధీనంలో ఉన్నట్లు తేలిందని పిటిషనర్లు పేర్కొన్నారు. అయినప్పటికి స్వాధీనంలో లేని ప్రతివాది నెం.5 నుంచి 9లు ప్రతివాది నెం.1 నుంచి 4ల యొక్క మద్దతు మరియు సహాయంతో అక్రమంగా ఆస్తిని స్వాధీనం చేసుకొని పిటిషనర్లను దావా ఆస్తి నుంచి తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ చర్యను ప్రశ్నిస్తూ పిటిషనర్లు ఈ కోర్టు ఫైలుపై రిట్ పిటిషన్ నెం.14850/2020ను దాఖలు చేయవలసి వచ్చింది మరియు ఈ కోర్టు 07.09.2020 నాటి ఉత్తర్వు ద్వారా పార్టీల మధ్య సివిల్ వివాదాలలో తాము జోక్యం చేసుకోవడం లేదని పోలీసుల వాంగ్మూలాన్ని నమోదు చేస్తూ సదరు రిట్ పిటిషన్ను పరిష్కరించింది. ప్రతివాది నెం.4 పిటిషనర్ల స్వాధీనంలో జోక్యం చేసుకోవడంలో , పిటిషనర్లను సుబ్జెక్ట్ ఆస్తి నుంచి తొలగించడానికి ప్రతివాది నెం.5 నుంచి 9 లకు సహకరిస్తున్నారని పిటిషనర్ల ఫిర్యాదు. అందుకే రిట్ పిటిషన్.

3) ప్రతివాది నెం.9 తన తరఫున, ప్రతివాది నెం.5, 6, 7, 11, 13 తరఫున కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు. మెసర్స్ సిలంకోట్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కంపెనీల రిజిస్టర్ నుంచి తొలగించబడినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ కంపెనీ ఉనికిలో లేదు. సబ్జెక్ట్ ఆస్తి సదరు కంపెనీకి చెందినది అని పేర్కొంటూ ప్రస్తుత రిట్ పిటిషన్ ను కొనసాగించే హక్కు పిటిషనర్లకు లేదు. కంది గ్రామం మరియు మండలానికి చెందిన Sy నెం.773/ Aలోని Ac.1-38 gts ఆస్తిని మెసర్స్ సిలంకోట్ ఫైనాన్స్ కంపెనీ 29.11.2004 నాటి రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెంబరు 13104/2004 ద్వారా నగరి సూర్యప్రకాశ్ మరియు మరో ఇద్దరికీ అమ్మబడింది , వీరి ద్వారా సదరు ఆస్తి తేదీ 09.03.2005 నాటి డాక్యుమెంట్ No.2654/2005 ద్వారా ప్రతివాది No.10 కి అమ్మబడింది. తేదీ 08.11.2006 నాటి విభజన ఒప్పందం డాక్యుమెంట్ నెం.25990/2006 లోని Ac.1-38 gts ఆస్తిని నాలుగు సమాన భాగాలుగా విభజించి ప్రతి భాగంలోని Ac.0-19.5 గుంటల వాటాను ఒక్కొక్క పక్షానికి కేటాయిస్తూ ఒప్పందం కుదుర్చుకున్నట్లు పేర్కొన్నారు. ఆ తరువాత శ్రీమతి ఇందుమతి తన వాటా ఆస్తిని డాక్యుమెంట్ నెం.17325/2015 ద్వారా ప్రతివాది నెం.9కు అనుకూలంగా 24.09.2015న గిఫ్ట్ డీడ్ ను అమలు జరిపారు. తేదీ 08.11.2006 నాటి విభజన పత్రం యొక్క డాక్యుమెంట్ నెం.25990/2006 చెల్లనిదిగా ప్రకటించాలని , తేదీ 29.11.2004 నాటి సేల్ డీడ్ డాక్యుమెంట్ No.13104/2004 మరియు తేదీ 09.03.2005 నాటి సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2654/2005 లను రద్దు చేయాలని కోరుతూ సంగారెడ్డిలోని సీనియర్ సివిల్ జడ్జి ఫైలుపై సదరు కంపెనీ OS నెం.337/2006 ద్వారా ప్రతివాది నెం.5 , 6, 10, 11, 12, 13

తదితరులకు వ్యతిరేకంగా దావా దాఖలు చేశారు. తేదీ 02.06.2016 నాటి తీర్పు మరియు డిక్రీ ద్వారా ఈ దావా తిరస్కరించబడింది. దీనిని సవాలు చేస్తూ సంగారెడ్డి జిల్లా కోర్టు ఫైలుపై AS No.81/2018 ద్వారా అప్పీల్ ను దాఖలు చేయగా, అది పెండింగ్ లో ఉంది. ఈ అప్పీలులో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వబడలేదని పేర్కొన్నారు. ఇది ఇలా ఉండగా, కంపెనీల రిజిస్టర్ నుంచి కంపెనీని తొలగించినప్పటికీ, పిటిషనర్లు సంఘ విద్రోహ శక్తులను పంపి, ఈ దావా ఆస్తిపై ప్రతివాదుల శాంతియుత స్వాధీనానుభవానికి భంగం కలిగిస్తున్నారని పేర్కొన్నారు. ఆస్తిని కబ్జా చేసే క్రమంలో పిటిషనర్లు విద్యుత్ శాఖను ఆశ్రయించి విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా కనెక్షన్ మంజూరు చేయడాన్ని ప్రశ్నిస్తూ ప్రతివాదులు 9, 10, 13, 14 లు ఈ కోర్టు ఫైలుపై రిట్ పిటిషన్ నెం.2164/2021 ను దాఖలు చేయగా, పిటిషనర్లు అక్రమంగా పొందిన విద్యుత్ సరఫరా కనెక్షన్ను నిలిపివేయడానికి అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని విద్యుత్ శాఖను ఆదేశిస్తూ తేదీ 04.03.2022 నాటి ఉత్తర్వుల ద్వారా ఈ కోర్టు సదరు రిట్ పిటిషన్ను పరిష్కరించింది. ఏదో ఒక సాకుతో దురుద్దేశంతో పిటిషనర్లు తరచూ ప్రతివాదుల శాంతియుత స్వాధీనానికి ఆటంకం కలిగిస్తున్నారని, ఆ ఉద్దేశానికి కొనసాగింపుగానే ప్రస్తుత రిట్ పిటిషన్ దాఖలు చేయబడిందని ప్రతివాదుల వాదన. పిటిషనర్లు దాఖలు చేసిన ప్రస్తుత రిట్ పిటిషన్ లో యోగ్యతలు లేవని,ఇది తిరస్కరించదగినది తెలిపారు.

4. ప్రతివాది నెం.14 తేదీ 09.03.2005 న రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2654/2005 ద్వారా దావా ఆస్తిలో కొంత భాగాన్ని కొనుగోలు చేసినట్లు పేర్కొంటూ ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. తేదీ 08.11.2006 నాటి విభజన డీడ్ డాక్యుమెంట్ నెం.25990/2006 ప్రకారం Sy.No. 773/A లోని Ac.0-19.5gts ల భూమిలో తాను సహ వాటాదారునని పేర్కొన్నారు. అందువల్ల ఈ రిట్ పిటిషన్ లో ఆమెను తేదీ 06.06.2022 నాటి IA నెం.2/2022 లో ఈ కోర్టు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ప్రతివాది నెం.14గా చేర్చారు. ప్రతివాది నెం.9 దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్ లో పేర్కొన్న అంశాలతో ప్రతివాది నెం.14 కూడా తన కౌంటర్ దాఖలు చేసింది.

5. తేదీ 09.03.2005 నాటి రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2654/2005 కింద కొనుగోలు చేసినవారిలో ఒకడైన ప్రతివాది నెం.10, మరియు తేదీ 08.11.2006 నాటి విభజన పత్రం డీడ్ డాక్యుమెంట్ No.25990/2006 ప్రకారం Sy.No. 773/A లోని Ac.0-19.5gts ల భూమిలో తాను సహ వాటాదారునని పేర్కొన్నారు మరియు ప్రతివాది నెం.9 దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్ లో పేర్కొన్న అంశాలతో తన కౌంటర్ దాఖలు చేశారు.

6. పిటిషనర్ నెం.1 నియంత్రణలో పనిచేసే సూపర్ వైజర్ మహ్మద్ అఫ్రోజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైమ్ నెం.216/2020లో sec. 447, 323, 504, 506, 34 IPC కింద ప్రతివాది నెం.5పై కేసు నమోదు చేసినట్లు ఈ నేరానికి సంగారెడ్డిలోని రెండవ తరగతి ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఫైలుపై ఆయన ఛార్జిషీట్ దాఖలు చేశారు మరియు అది విచారణకు పెండింగ్ లో ఉందని ప్రతివాది నెం.4 , తన తరపున మరియు ప్రతివాది నెం.1 నుంచి 3 ల తరపున కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు. ప్రతివాది నెం.10 ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా sec.447, 506, 504, r/w 149 IPC కింద క్రైమ్ నెం.222/2020లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన అనంతరం సంగారెడ్డిలోని ఫస్ట్ క్లాస్ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫైలుపై "సాక్ష్యాధారాలు లేవు " అనే కారణం తో తుది నివేదికను దాఖలు చేసినట్లు ప్రతివాది నెం.4 పేర్కొన్నారు. ప్రతివాది నెం.5 తేదీ 31.01.2022న ఇచ్చిన ఫిర్యాదు మేరకు sec.447, 427, 504, 506 r/w 149 IPC కింద క్రైమ్ నెం.37/2022లో కేసు నమోదు చేశామని, దాని యొక్క దర్యాప్తు పెండింగ్ లో ఉందని పేర్కొన్నారు. చట్టప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగించడం మినహా సివిల్ వివాదాల్లో పోలీసులు ఎప్పుడూ జోక్యం చేసుకోలేదని, అంతిమంగా రిట్ పిటిషన్ ను తిరస్కరించాలని కోరారు.

7. ఆయా పక్షాల తరఫు న్యాయవాదుల విన్నపాలను పరిశీలించాను మరియు రికార్డును చదివాను.

8. పిటిషనర్ల తరఫు సీనియర్ న్యాయవాది శ్రీ అరువ రఘురాం మహదేవ్ తరపున డి.వి.సీతారామమూర్తి వాదనలు వినిపిస్తూ , ప్రతివాది నెం.5 నుంచి 9 లు 29.11.2004 నాటి సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.13104/2004 , సేల్ డీడ్ తేదీ 09.03.2005 నాటి డాక్యుమెంట్ నెం.2654/2005, తేదీ 08.11.2006 నాటి విభజన పత్రం నెం.25990/2006 మరియు తేదీ 24.09.2015 నాటి గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెంబరు 17325/2015 పత్రాలను మోసపూ రితంగా సృష్టించి, పిటిషనర్లను కర్త దావా నుంచి తొలగించడానికి ప్రయత్నిస్తున్నా రని తెలిపారు. తేదీ 02.06.2016 నాటి తీర్పు , డిక్రీ ద్వారా పిటిషనర్లు దాఖలు చేసిన OS నెం.337/2006 గల దావాను తిరస్కరించినప్పటికీ, దానిని సవాలు చేస్తూ AS నెం.81/2018 ద్వారా అప్పీల్ దావా దాఖలు చేసి పెండింగ్ లో ఉన్నప్పటికీ , పిటిషనర్లు సబ్జెక్టు ఆస్తి యొక్క స్వాధీనన్ని కలిగి ఉన్నారని , చట్టపరమైన ప్రక్రియను అనుసరించకుండా వారిని తొలగించ లేం. ప్రతివాదులు దాఖలు చేసిన OS నెం.584/2020 ప్రకారం పిటిషనర్ నెం.1 షెడ్యూల్ ప్రాపర్టీ యొక్క భౌతిక లక్షణాలను గుర్తించడానికి అడ్వకేట్ కమిషనర్ను నియమించాలని కోరుతూ IA నెం.2091/2020ను దాఖలు చేశారని, తేదీ 09.12.2020 నాటి ఉత్తర్వుల ద్వారా దానిని అనుమతించారని , అడ్వకేట్ కమిషనర్

తన నివేదికలో సబ్జెక్ట్ ప్రాపర్టీ పిటిషనర్ల ఆధీనంలోనే ఉందని పేర్కొన్నారని సీనియర్ న్యాయవాది కోర్టుకు నివేదించారు. పిటిషనర్లకు ఆస్తిలో ఉండే హక్కు లేకపోయినా , చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించడం ద్వారా తప్ప వారిని తొలగించలేము అని తెలిపారు. సంగారెడ్డి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఫైలుపై తేదీ OS.No. 584/2020 లోని IA. No. 1708/2020 లోని IA. No. 2091/2020 లో అడ్వొకేట్ కమిషనర్ దాఖలు చేసిన నివేదిక పై, ఆ నివేదికకు జత చేసిన డాక్యుమెంట్లపై సీనియర్ న్యాయవాది ఎక్కువ నమ్మకాన్ని ఉంచారు . పిటిషనర్లను చట్టవిరుద్ధంగా తొలగించి స్వాధీనన్ని స్వంతం చేసుకునేందుకు ప్రతివాది నెం.5 నుంచి 9 లకు సహాయ సహకారాలు అందించే హక్కు లేదా అధికారం ప్రతివాది నెం.1 నుంచి 4 లకు లేదని సీనియర్ న్యాయవాది వాదించారు. స్వాధీనం పునరుద్ధరణకు పిటిషనర్లకు హక్కు ఉంది. తన వాదనలకు మద్దతుగా , సీనియర్ న్యాయవాది ***వజీర్ చంద్ వర్సెస్ స్టేట్ ఆఫ్ హిమాచల్ ప్రదేశ్ మరియు చంబావ్ జిల్లా మేజిస్ట్రేట్*** **(AIR 1954 ఎస్‌సి 415)** తీర్పుపై ఆధారపడి, అంతిమంగా అభ్యర్ధన మేరకు రిట్ పిటిషన్ ను అనుమతించాలని అభ్యర్థించారు.

**9.** మరోవైపు ప్రతివాది నెం.5, 6, 7, 9, 11, 13ల తరపు సీనియర్ న్యాయవాది లింగంపల్లి రవీందర్ తరపున సీనియర్ న్యాయవాది సి.రఘు వాదనలు వినిపిస్తూ , హైదరాబాద్ లోని బేగం బజార్ లోని మెసర్స్ సిలంకోట్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని కంపెనీల రిజిస్టర్ నుంచి తొలగించినందున ఈ దావా ప్రాపర్టీ సదరు కంపనీకి చెందినదని పేర్కొంటూ ప్రస్తుతం దాఖలుచేయబడిన రిట్ పిటిషన్ ను నిర్వహించే హక్కు పిటిషనర్లకు లేదని గట్టిగా వాదించారు. ప్రతివాది నెం.10 , 13, 14 మరియు ప్రతివాది నెం.12 యొక్క భార్య అయిన శ్రీమతి నగరి ఇందుమతి, వీరంతా సంగారెడ్డి మండలం కంది గ్రామంలో ఉన్న సర్వే No.773/A లోని AC.1-38 gts ఆస్తిని తేదీ 09.03.2005 నాటి డాక్యుమెంటు No.2654/2005 ప్రకారం హైదరాబాద్ లోని బేగం బజార్ లోని మెసర్స్ సిలంకోట్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన అధీకృత వ్యక్తుల నుంచి కొనుగోలు చేశారని వాదించారు. ప్రతివాది నెం.10, 13, 14, ప్రతివాది నెం.12 యొక్క భార్య శ్రీమతి నగరి ఇందుమతి ఆస్తి యొక్క సరిహద్దుల ప్రకారం Ac.1-38 gts భూమిని ఒక్కో భాగానికి Ac.0-19.5 గుంటల చొప్పున కేటాయించి నాలుగు సమాన వాటాలుగా విభజించి , తేదీ 08.11.2006న డాక్యుమెంట్ నెం.25990/2006 నాటి విభజన పత్రాన్ని అమలు జరిపారు. ఆ తరువాత శ్రీమతి ఇందుమతి 24.09.2015న రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెంబరు 17325/2015ద్వారా తన వాటాకు వచ్చిన Ac.0-19.5 గుంటల భూమిని ప్రతివాది నెం.9కు అనుకూలంగా రిజిస్టర్ చేసింది. దీంతో సంగారెడ్డిలోని కంది గ్రామంలో ఉన్న సర్వే No.773/A లోని మొత్తం Ac.1-38 gtsల భూమికి

ప్రతివాదులు No.9, 10, 13, 14 లు సంపూర్ణ యజమానులుగా మారారు. అదే ఆస్తికి సంబంధించి హక్కు, పట్టా, స్వాధీనాన్ని కోరుకునే పిటిషనర్లు సంగారెడ్డిలోని సీనియర్ సివిల్ జడ్జి ఫైలుపై OS నెం.337/2006 ద్వారా ప్రతివాది నెం.5 , 6, 10, 11, 12, 13 తదితరులపై, తేదీ 08.11.2006 నాటి డాక్యుమెంట్ No. 25990/2006 గల విభజన పత్రాన్ని చెల్లనిదిగా ప్రకటించాలని , తేదీ 29.11.2004 నాటి సేల్ డీడ్ డాక్యుమెంట్ No.13104/2004 ను మరియు తేదీ 09.03.2005 నాటి సేల్ డీడ్ డాక్యుమెంట్ No. 2654/2005 ను కొట్టివేయాలని కోరుతూ కేసు వేశారని , పోరాటం తరువాత తేదీ 02.06.2016 నాటి తీర్పు , డిక్రీ ద్వారా ఆ దావాను తిరస్కరించారని సీనియర్ న్యాయవాది వాదించారు. దీంతో బాధిత పిటిషనర్లు సంగారెడ్డి జిల్లా కోర్టు ఫైలుపై AS నెం.81/2018 ద్వారా అప్పీలు దాఖలు చేశారని, ఈ అప్పీలులో ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయలేదన్నారు. తేదీ 02.06.2016 నాటి OS నెం.337/2006 లో ఇచ్చిన తీర్పు , డిక్రీ అమలుపై స్టే విధించని పక్షంలో పిటిషనర్లకు సూట్ షెడ్యూలు ఆస్తిపై ఎలాంటి హక్కులు , హక్కులు, స్వాధీన హక్కులు ఉండవని వాదించారు. వాస్తవాలను కప్పిపుచ్చడానికే పిటిషనర్లు విద్యుత్ శాఖను ఆశ్రయించి సూట్ షెడ్యూలు ప్రాపర్టీకి విద్యుత్ కనెక్షన్ పొందారని , విద్యుత్ సరఫరా మంజూరును ప్రశ్నిస్తూ ప్రతివాదులు 9 , 10, 13, 14 ఈ కోర్టు ఫైలుపై రిట్ పిటిషన్ నెం.2164/2021 దాఖలు చేశారని, ఈ కోర్టు తేదీ 04.03.2022 నాటి ఉత్తర్వుల ద్వారా విద్యుత్ సరఫరాను నిలిపివేయడానికి అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలని విద్యుత్ శాఖను ఆదేశించిందని సీనియర్ న్యాయవాది వాదించారు. ***ద్వారకా ప్రసాద్ అగర్వాల్ వర్సెస్ బి.డి.అగర్వాల్(2003) 6 SCC 230*** కేసులో గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై సీనియర్ న్యాయవాది ఆధారపడి , న్యాయ సమీక్ష అధికారాన్ని ఉపయోగించేటప్పుడు హైకోర్టు , ప్రభుత్వం లేదా చట్టబద్ధమైన అథారిటీ జారీ చేసిన ఉత్తర్వుల చట్టవిరుద్ధత, అహేతుకత మరియు విధానపరమైన అవకతవకలకు సంబంధించినదని , భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 క్రింద ఉపశమనాన్ని ఒక ప్రైవేట్ వివాద పరిష్కారానికి ఉపయోగించలేమని వాదించారు. పిటిషనర్లు ఆస్తిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నారు , దీని కోసం ఇప్పటికే పార్టీల హక్కులు ప్రకటించబడ్డాయి , అందువల్ల ప్రస్తుత రిట్ పిటిషన్ అపోహతో వేయబడింది మరియు తిరస్కరించబడతగినది అని తెలిపారు.

10. ప్రతివాది నెం.10 తరపు న్యాయవాది శ్రీ మనోర్ కుమార్ ఆకుల , ప్రతివాది నెం.14 తరపు న్యాయవాది శ్రీ శ్రీనివాస రావు వెలివెల వాదనలు వినిపిస్తూ , సీనియర్ న్యాయవాది శ్రీ సి.రఘు చేసిన వాదనలను స్వీకరించి, రిట్ పిటిషన్ ను తిరస్కరించాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు.

11. ప్రతివాది నెం లు.1 నుంచి 4 కొరకు హాజరైన అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఫర్ హోమ్ పిటిషనర్లతో పాటు అనధికారిక ప్రతివాదులపై వారు , దాఖలు చేసిన ఫిర్యాదులపై కేసు మరియు కౌంటర్ కేసులు నమోదు చేయ బద్దాయని ప్రతివాదులైన పోలీసులు , చట్టప్రకారం దర్యాప్తు చేయడం మినహా పిటిషనర్లు , అనధికారిక ప్రతివాదుల మధ్య సివిల్ వివాదాల్లో జోక్యం చేసుకోలేదని , అంతిమంగా ఈ రిట్ పిటిషన్ ను తిరస్కరించాలని కోర్టును అభ్యర్థించారు.

12. ఈ కోర్టు పార్టీల పరస్పర విరుద్ధ వాదనలను క్షుణ్ణంగా పరిశీలించింది. మెదక్ జిల్లా సంగారెడ్డి మండలం కంది గ్రామంలో ఉన్న సర్వే నెం.773లోని Ac.1-38gts ఎకరాల భూమికి సంబంధించి హక్కులు కల్పించాలని పిటిషనర్లు , అనధికారిక ప్రతివాదులు కోరుతున్నారు మరియు అట్టి పేర్కొన్న ఆస్తి యొక్క హక్కు , యాజమాన్యం మరియు స్వాధీనానికి సంబంధించిన ప్రశ్నను నిర్ణయించడానికి ఈ న్యాయస్థానాన్ని ఆహ్వానించడం జరిగింది. దావా ఆస్తి పై హక్కు, టైటిల్, స్వాధీనానికి సంబంధించి పిటిషనర్లకు, అనధికారిక ప్రతివాదులకు మధ్య తీవ్రమైన వివాదాలు ఉన్న దృష్ట్యా ఆయా పక్షాల హక్కులు, స్వాధీనానికి సంబంధించిన పత్రాలను పరిశీలించ కుండా ఇరు పక్షాల మధ్య అంతర్గత వివాదాల పరిష్కారానికి రిట్ పిటిషన్ పరిష్కారం కాదు. ప్రశ్నార్థకమైన భూమికి యజమాని ఎవరు అనే ప్రశ్న; పిటిషనర్లు దావా ఆస్తి స్వాధీనం కలిగి ఉన్నారా మరియు అలా అయితే , ఏ తేదీ నుండి , ఏ విధంగా మరియు ఏ పరిస్థితులలో , వారు తమ ఆధీనంలో ఉన్నట్లు పేర్కొన్నారు ; వారి స్వాధీనాన్ని చట్టబద్ధమైనవదిగా పరిగణించవచ్చా లేదా దాని నిజమైన యజమాని ఎవరు , మొదలైనవి ఈ రిట్ పిటిషన్ లో పరిశీలనకు తీసుకోవలసిన కొన్ని భౌతిక ప్రశ్నలు. నా దృష్టిలో ఈ ప్రశ్నలు వాస్తవానికి సంబంధించిన స్వచ్ఛమైన ప్రశ్నలు , వీటిని సివిల్ కోర్టులో సరైన విధంగా రూపొందించిన సివిల్ దావాలో మాత్రమే మరియు పార్టీలు సమర్పించిన సాక్ష్యాల ఆధారంగా మాత్రమే , ఏదో ఒక విధంగా సివిల్ న్యాయస్థానము సమాధానాలు ఇవ్వగలదు కాని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 కింద దాఖలు వేసిన రిట్ పిటిషన్లో కాదు. ప్రైవేటు వ్యక్తుల మధ్య ఆస్తి హక్కులకు సంబంధించిన వివాదాల పరిష్కారానికి రెగ్యులర్ దావా మాత్రమే సరైన పరిష్కారమని ఈ కోర్టు మరియు గౌరవ సుప్రీం కోర్టు స్థిరంగా చెబుతున్నాయి.

13. *మోహన్ పాండే వర్సెస్ ఉషారాణి రాజగారియా (1992) 4 SCC 61)* కేసులో సుప్రీంకోర్టు ఈ విధంగా వ్యాఖ్యానించింది:

> *ప్రైవేటు వ్యక్తుల మధ్య ఆస్తి హక్కులకు సంబంధించిన వివాదాల పరిష్కారానికి రెగ్యులర్ దావా సరైన పరిష్కారమని , రాజ్యాంగంలోని*

ఆర్టికల్ 226 ప్రకారం చట్టబద్ధమైన అధికారి కొన్ని చట్టపరమైన విధులను ఉల్లంఘించారని ఆరోపించినప్పుడు తప్ప ఉపశమనం అందుబాటులో ఉండదని ఈ కోర్టుతో పాటు వివిధ హైకోర్టులు పదేపదే చెబుతున్నాయి. మరియు అలాంటప్పుడు సంబంధిత అథారిటీకి కోర్టు తగిన ఆదేశాలు జారీ చేస్తుంది. ప్రతివాది యొక్క నిజమైన ఫిర్యాదు క్రిమినల్ ప్రొసీడింగ్స్ ప్రారంభించడం మరియు జారీ చేసిన ఆదేశాలు మరియు దానిపై తీసుకున్న చర్యలకు వ్యతిరేకంగా ఉంటే, ఆమె క్రిమినల్ ప్రొసీజర్ కోడ్తో సహా సాధారణ చట్టం ప్రకారం పరిష్కారాన్ని పొందాలి. వివాదాలను నిర్ణయించడానికి రాజ్యాంగ అధికార పరిధిని ఉపయోగించడానికి హైకోర్టు అనుమతించదు , దీని కోసం సాధారణ చట్టం ప్రకారం సివిల్ లేదా క్రిమినల్ పరిష్కారాలు అందుబాటులో ఉన్నాయి. లిటిగెంట్లు అందుబాటులో ఉన్న దావా లేదా దరఖాస్తు ద్వారా సాధారణ ఉపశమనాలను భర్తీ చేయడానికి ఇది ఉద్దేశించబడలేదు. అధికార పరిధి ప్రత్యేకమైనది మరియు అసాధారణమైనది మరియు దీనిని సాధారణంగా లేదా తేలికగా ఉపయోగించకూడదు. (ప్రాధాన్యత ఇవ్వబడింది)

*14. ద్వారక ప్రసాద్ అగర్వాల్ వర్సెస్ B.D. అగర్వాల్ , (పేర్కొన్న)* కేసులో భారత అత్యున్నత న్యాయస్థానం ఈ క్రింది విధంగా పేర్కొన్నది:

హైకోర్టు న్యాయ సమీక్ష అధికారాన్ని ఉపయోగిస్తున్నప్పుడు , రాష్ట్రం లేదా చట్టబద్ధమైన అధికా రి జారీ చేసిన ఉత్తర్వు యొక్క చట్టవిరుద్ధత , అహేతుకత మరియు విధానపరమైన అక్రమాలకు సంబంధించినది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 ప్రకారం పబ్లిక్ లా స్వభావంతో ముడిపడి ఉన్న వివాదానికి విరుద్ధంగా ప్రైవేట్ చట్ట వివాదాన్ని పరిష్కరించడానికి దీనిని ఉపయోగించలేము. ఆస్తి లేదా టైటిల్ వివాద పరిష్కారానికి రిట్ పరిష్కారం అందుబాటులో లేదని కూడా బాగా స్థిరపడింది.

ఈ న్యాయస్థానానికి వివాదాలను పరిశీలించి , పక్షాల హక్కు , ఆస్తి హక్కు మరియు స్వాధీనానికి సంబంధించి ఒక నిర్ధారణకు రావడానికి వారి హక్కు చెల్లుబాటును లేదా ఇతరాలు ముందుగా నిర్ణయించబడితే తప్ప అధికార పరిధి లేదని సుస్థిరమైన చట్టం.

**15.** పిటిషనర్ల ఆధారపడ్డ ***వజీర్ చంద్*** వర్సెస్ ***హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం మరియు చంబా జిల్లా ప్రధాన న్యాయమూర్తి (పేర్కొన్న)*** కేసు లో సీజ్ చేసిన వస్తువులను అట్టి పెట్టుకూవడంలో జ్యుడిషియల్ కమిషనర్ అధికారా నికి సంబంధించి సుప్రీంకోర్టు వ్యవహరించి మరియు గౌరవ సుప్రీం కోర్టు పోలీసులు స్వాధీనం చేసుకున్న వస్తువులను అందులో ని పిటిషనర్లకు పునరుద్ధరించాలని ఆదేశిస్తూ రిట్ జారీ చేసింది. ప్రస్తుత కేసులో వాస్తవాలు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి మరియు ప్రత్యేకంగా చూపగలవి. ప్రస్తుత కేసులో, ప్రతివాది నెం.4 క్రిమినల్ కేసులు నమోదు చేయడం మరియు దర్యాప్తు చేయడం మరియు నేరం జరిగిన స్థలాన్ని తనిఖీ చేయడం మినహా , పోలీసులు ఏ పక్షం యొక్క శాంతియుత స్వాధీనంలో జోక్యం చేసుకోలేదని పేర్కొంటూ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేశారు. అందువల్ల పైన పేర్కొన్న నిర్ణయం ప్రస్తుత కేసు యొక్క వాస్తవాలు మరియు పరిస్థితులకు వర్తించదు. ఇంకా, వారి చట్టవిరుద్ధమైన తొలగింపు/స్వాధీనం ద్వారా ఉల్లంఘించబడినది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం హామీ ఇవ్వబడిన ప్రాథమిక హక్కు అని మరియు ఉల్లంఘించినది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 300 A కింద హామీ ఇవ్వబడిన హక్కు అనేది పిటిషనర్ల కేసు కాదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 కింద అధికార పరిధిని వినియోగించుకునేటప్పుడు, చట్టవిరుద్ధంగా స్వాధీనం తొలగించబడిన సందర్భాలో, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద హామీ ఇవ్వబడిన పిటిషనర్ల హక్కులలో ఏవైనా ఉల్లంఘించబడ్డాయా లేదా సివిల్ కోర్టు ముందు న్న ఆస్తి హక్కుల ఉపశమనాలు న్యాయోచితమైన ప్రక్రియను అనుసరించకుండా ఉల్లంఘించబడ్డాయా అని కోర్టు పరిశీలించాలి.

**16.** పైన పేర్కొన్న చర్చను దృష్టిలో ఉంచుకుని , ఈ న్యాయస్థానం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 ప్రకారం కోరిన విధంగా ఉపశమనం కల్పించే పక్షంలో లేదు మరియు పిటిషనర్లు దాఖలు చేసిన రిట్ పిటిషన్ యోగ్యతల విహీనంగా ఉంది మరియు అది తిరస్కరించదగినది.

**17.** తదనుగుణంగా ఈ రిట్ పిటిషన్ తిరస్కరించబడింది.

ఈ రిట్ పిటిషన్ లో ఏవైనా పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఉంటే అవి మూసివేయబడ్డాయి. ఖర్చులకు సంబంధించి ఆర్డర్ లేదు.